


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

శనివారం 21 సెప్టెంబర్ 2024



సీతారాం ఏచూరి సంస్మరణ సభలో వక్తల ఉద్బోధ

# ఏచూరి జీవితం ఈనాటి తరానికి ఆదర్శం

**ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి:** ఎస్ ఎఫ్ ఐ పూర్వ విద్యార్థుల వేదిక ఆధ్వర్యంలో శుక్రవారం మంచికంటి హాల్ లో జరిగిన సీతారాం ఏచూరి సంస్మరణ సభ జరిగింది. దీనికి ఎస్ ఎఫ్ ఐ జిల్లా కన్వీనర్ ఎం సుబ్బారావు అధ్యక్షత వహించారు. తొలుత ఎల్ వి రావు వక్తలను వేదికపైకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన వక్త గా ఎస్ ఎఫ్ ఐ పూర్వ రాష్ట్ర అధ్యక్షులు ఎస్ వీరయ్య పాల్గొన్నారు. సీతారాం ఏచూరి ఇచ్చిన అధ్యయనం - పోరాటం నినాదం ఈ నాటి విద్యార్థి ఉద్యమానికి దిక్సూచిగా నిలిచింది. చదువుతూ పోరాడు-చదువుకై పోరాడు నినాదం కూడా ఏచూరి ఇచ్చినదే. అందరికీ విద్య అందరికీ ఉద్యోగం లక్ష్యం అనే నినాదం అన్ని వర్గాల మన్ననలను అందుకుంది. విద్యార్థి సమ్మెల యెడల ఏచూరి చేసిన దిశా నిర్దేశం విద్యార్థి సంఘాలకు మార్గ దర్శకంగా నిలిచింది. అత్యంత ప్రతిభావంతుడైన ఏచూరి ఎర్ర జెండాయే నా మార్గం అని నమ్మి విప్లవ మార్గం పట్టాడు. ఎన్నో ప్రతిభా పాటవలు ఉన్నా తన స్వంత ప్రయోజనం మాని మార్క్సిజం లెనినిజం వెలుగులో కష్ట సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిది. కులం మతం యొక్క పెడదోరణులపై పోరాటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి.సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిది. కులం మతం యొక్క పెడదోరణులపై పోరాటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి. కోసం నిరంతరం శ్రమించాడు. నాటి సుందరయ్య ప్రియ శిష్యులలో ఒకరు ఏచూరి. భారతీయ తత్వ శాస్త్రాన్ని, అర్థశాస్త్రాన్ని అధ్యయనం చేసి ఈ దేశ ప్రజలకు భారతీయతను అన్వయించి భారతీయ తరహా సోషలిజంను ఆయన ఉద్బోధించారు. అత్యంత మేథా సంపన్నుడైన ఏచూరి జీవితం
ఈనాటి యువతరానికి ఆదర్శం.
అలాంటి సీతారాం
ఏచూరీ లు
మన



యువతరానికి ఈనాడు అవసరం. సరళీకృత ఆర్థిక విధానాలు, ప్రపంచీకరణ దుష్ఫలితాలు కనిపిస్తున్న నేడు సీతారాం పోరాటం లేని లోటు తీరనిది. కులం మతం యొక్క పెడదోరణులపై పోరాటమే ఆయనకిచ్చే నిజమైన నివాళి. అద్దంకి విప్లవ కుమార్ వందన సమర్పణ

**ఎండిపోతున్న పంటలకు సాగు నీరు విడుదల చేయాలి**

**తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా .**

**జిల్లా కలెక్టర్ కు వినతి**

# సాగర్ ఎడమ కాలువ గండ్లు వెంటనే పూడ్చండి





**ఖమ్మం అర్బన్, సెప్టెంబర్ 20 , ప్రజా జ్యోతి.**

అతి భారీ వర్షాల మూలంగా సెప్టెంబర్ ఒకటో తేదీన పాలేరు రిజర్వాయర్ క్రింది భాగంలో సాగర్ ఎడమ కాలువకు పడిన భారీ గండ్లు సకాలంలో మరమ్మత్తులు చేపట్టి సాగు నీరు అందించడం లో అధికారుల నిర్లక్ష్యం మూలంగా ఖమ్మం జిల్లాలో 2.5 లక్షల ఎకరాల ఆయకట్టులో పంటలు ఎండిపోయే ప్రమాదం దాపురించిందని వెంటనే మరమ్మతులు పూర్తి చేసి సాగునీరు విడుదల చేయాలని తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సాగర్ కాలువ గండ్లు తక్షణమే పూడ్చి సాగునీరు విడుదల చేయాలని, అతి భారీ వర్షాలకు దెబ్బతిన్న ఆహార పంటలకు ఎకరాకు 25000, వాణిజ్య పంటలకు 25000 వేల రూపాయలు అదనంగా సాగు భూమి వరద తో కోతకు గురైన , ఇసుక మేటలు వేసిన ఎకరాకు 50000 వేల రూపాయలు పరిహారం అందించాలి అని డిమాండ్ చేస్తూ రైతులు కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా చింత నిప్పు చలపతిరావు అధ్యక్షతన జరిగిన సభలో తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ జిల్లాలో ముగ్గురు రాష్ట్ర క్యాబినెట్ మంత్రులు ఉన్న సకాలంలో గండ్లు మరమ్మత్తులు చేపట్టలేదని అన్నారు. మంత్రులు బహిరంగంగా ఇరిగేషన్ అధికారులపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు అని దాని వల్ల రైతులకు జరిగిన నష్టం తిరిగి - మిగతా3లో

# ఖరీఫ్ ధాన్యం లక్ష్యం 4 . 29 లక్షల మెట్రిక్ టన్నులు






- జిల్లాలో 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు.
- ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధం.
- కొనుగోలు కేంద్రాల్లో మౌలిక సదుపాయాల కల్పన.
- ధాన్యం రవాణాకు వాహనాలు సిద్ధం చేయాలి.
- సన్న రకం ధాన్యానికి ప్రత్యేక రైస్ మిల్లులు.
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.
- ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై సంబంధిత అధికారులతో సమీక్షించిన జిల్లా కలెక్టర్.

ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 20 , ప్రజా జ్యోతి. : జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2024-25 ధాన్యం పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్లో ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై అదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, డి. మధుసూదన్ నాయక్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసంలో ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారీగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని సమర్ధవంతంగా పని చేసి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తూకం యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మౌలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, తూకం యంత్రాలు, టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలు లేదని కలెక్టర్ తెలిపారు. ఖమ్మం జిల్లాలో మొత్తం 6 లక్షల 77 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని అంచనా ఉందని, ఇందులో 4 లక్షల 29 వేలకు పైగా మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు కేంద్రాలకు వస్తుందని, వీటి కొనుగోలుకు 236 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని అంచనా వేసామని కలెక్టర్ తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాలు ప్రకారం సన్న రకాల ధాన్యాలను, ధాన్యం కొనుగోలు కేంద్రాల బాధ్యులు, వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కొనుగోలు చేసిన తర్వాత కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. సన్న రకం ధాన్యం కొనుగోలు సమయంలో నాణ్యతను నిశితంగా పరిశీలించాలని కలెక్టర్ పేర్కొన్నారు. సన్న రకాల ధాన్యం గుర్తింపు కోసం వ్యవసాయ విస్తరణ అధికారులను పెద్ద కొనుగోలు కేంద్రాలకు కేటాయించాలని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, లైట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం రవాణాకు కేటాయించిన వాహనాలు దానికి మాత్రమే వినియోగించాలని కలెక్టర్ తెలిపారు. అక్టోబర్ 1 నాటికి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, ధాన్యం నాణ్యత ప్రమాణాలు, మద్దతు ధర మొదలు అంశాలను వివరిస్తూ కొనుగోలు కేంద్రాల వద్ద బ్యానర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలుకు సంబంధించిన నివేదిక సమర్పించాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జికి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు.ధాన్యం నాణ్యత ప్రమాణాలపై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, డి.సి.ఎస్.ఓ. కె. చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, జిల్లా రవాణాధికారి వి. వెంకట్ రమణ, లీగల్ మెట్రాలజీ డి.ఎల్.ఎం.ఓ. ఐ. విజయ్ కుమార్, డి.ఎం.ఓ. ఎం.ఏ. అలీం, డి.సి.ఎం.ఎస్. బిజినెస్ మేనేజర్ కె. సందీప్, డి.సి.ఓ. అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఎం.డి. ఆసిఫ్ అన్వర్, ఎఫ్.సి.ఐ. మేనేజర్ కె. ఎన్. రెడ్డి, అడిషనల్ డి.ఆర్.డి. ఓ. మహమ్మద్ నూరుద్దీన్, డి.పి.ఎం. బి.దర్గయ్య, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛత హే సేవా కార్యక్రమం

కల్లూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చంద్రుపట్ల గ్రామపంచాయతీలో కార్యదర్శి జొన్నలగడ్డ లక్ష్మణరావు ఆధ్వర్యంలో స్వచ్ఛత హే సేవ కార్యక్రమం లో భాగంగా గ్రామంలో సైడ్ కాలవల్లో నీరు నిలవకుండా చూస్తూ బ్లీచింగ్ చల్లిస్తూ డ్రైడే కార్యక్రమం ఆరోగ్య సిబ్బంది తో కలిసి నిర్వహిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్య తెలిసిన వెంటనే పరిశీలించి వెంటనే పంచాయతీ సిబ్బంది,ఆరోగ్య సిబ్బంది సహకారంతో పరిష్కారం చేయడానికి నా వంతు ప్రయత్నం చేస్తున్నానని ఆయన తెలియజేశారు.గ్రామ ప్రజలు సహకరించి ఇళ్లలో నీరు నిలవకుండా ఇంటి పరిసరాలను ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచుకోవాలని దోమలు పుట్టకుండా కుట్టకుండా ఉండాలంటే పాత టైర్లు కూలర్లు వాడని తొట్లలో నీరు నిలవకుండా చూసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం




విజయ్ కుమారి,ఆశాలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో వేమన పద్య పుస్తకాలు పంపిణీ.



సత్తుపల్లి సెప్టెంబర్20 ప్రజా జ్యోతి.: స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో సత్తుపల్లి మండలంలో సుమారు 2 వేల వేమన శతక పద్య పుస్తకాలు పంపిణీ చేసినట్లు ఆశ స్వచ్ఛంద సేవా సంస్థ, రాజు స్మారక ట్రస్ట్ బాధ్యులు బొల్లెపల్లి సత్యనారాయణ, గార్లపాటి పాపచలం శుక్రవారం తెలిపారు. పద్య పుస్తకాలు ను నిర్వాహకులు గార్లపాటి రామకృష్ణ మధుసూదన్ రాజు, ఆశా డైరెక్టర్ రామిశెట్టి శ్రీనివాసరావు పట్టణ, మండలంలోని ప్రభుత్వ, ప్రాథమిక,ప్రాథమికోన్నత, ప్రైవేటు, విద్యాసంస్థలకు కూడా పంపిణీ చేసినట్టువారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 100 పద్యాలను విద్యార్థులు చదవడం,రాయటం, నేర్చుకోవాలని, దీనివలన విద్యార్థులకు పట్టణ లేఖన, సామర్ధ్యాలు, పెరుగుతాయని, దారణ శక్తి మెరుగవుతుందని అన్నారు. వచ్చే నవంబర్ లో బాలల దినోత్సవం సందర్భంగా మండల స్థాయిలో వేమన పద్య గళార్చన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ పోటీలకు ఈ పద్య పుస్తకాలు ఎంతగానో ఉపయోగపడతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ, ప్రైవేటు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# పీహెచ్డీ పట్టా పొందిన గిరిజన యువకుడు.

**గురువుల బోధనలుఈ విజయానికి మూలం.శ్రీనివాస్.**



కారేపల్లి సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి: సింగరేణి మండలం సూర్య తండ గ్రామానికి చెందిన అజ్మీర శ్రీనివాస్ అనే విద్యార్థికి ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ లో జేఎన్టీయూ కాకినాడ విశ్వవిద్యాలయంచే పీహెచ్డీ ప్రధానం చేశారు. చిన్ననాటి నుండి తల్లిదండ్రుల ఆశయాల కనుగుణంగా గురువుల బోధనలను ఆకలింపు చేసుకొని పట్ట శ్రమకు శ్రీనివాస్ కు ఫలితం లభించింది. వివరాల్లోకెళ్తే సింగరేణి మండలం సూర్య తండా గ్రామానికి చెందిన అజ్మీర బిక్యు మారోని దంపతుల కుమారుడైన శ్రీనివాస్ కాకతీయ యూనివర్సిటీ ఈసీఈ విభాగమందు అసిస్టెంట్ ప్రొఫెసర్ గా వరంగల్లో పనిచేస్తున్నాడు ప్రాథమిక విద్యను శ్రీనివాస్ ఒకటవ తరగతి నుంచి ఐదో తరగతి వరకు సూర్య తండా ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించాడు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. వెంకటేశ్వర్లు ప్రోద్బలంతో ఉన్నత చదువులకు బాట వేశారు. అదేవిధంగా ఆరు, ఏడు తరగతులు కారేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎనిమిదవ తరగతి నుండి పదవ తరగతి వరకు ఖమ్మంలో గల బేబీ మూన్ హై స్కూల్ లో చదువుకున్నాడు ఇంటర్ ఒంగోలులోను బీటెక్ హుజురాబాద్, ఎంటెక్ వరంగల్లో పూర్తి చేశాను. అనంతరం 2018 వ సంవత్సరంలో పీహెచ్డీలో ప్రవేశము పొంది 2024 లో పట్టా పొందాడు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగంలో చేసిన పరిశోధనలకు గాను పీహెచ్డీ సూపర్వైజర్ వి వి కే డి వి ప్రసాద్, పిహెచ్డికో సూపర్వైజర్ బి. లీలా కుమారిల పర్యవేక్షణలో డాక్టర్ జె. పద్మజారాణి డైరెక్టర్ ఆఫ్ ఎవల్యూషన్ జేఎన్టీయూకే కాకినాడ ప్రెస్ నోట్లో పీహెచ్డీ డిగ్రీ ప్రకటించారు. కాగా పీహెచ్డీ పట్టా పొందిన శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రాథమిక విద్య యందు తొలి గురువైన సిహెచ్. వెంకటేశ్వర్లు ఇచ్చిన ప్రోత్సాహంతో తాను ఈ స్థాయికి ఎదిగినట్లు తెలిపారు. మంచి లక్ష్యాన్ని ఎంచుకొని ముందుకు సాగితే ఫలితం సాధించవచ్చునేది నా అనుభవం ద్వారా తెలిసిందన్నారు. నాకు సహకరించిన యూనివర్సిటీ అధ్యాపక బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# రుణమాఫీ రుణాలపై దృష్టి పెట్టండి.







**- ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు దృష్టి సారించాలి.**

**- స్వయం సహాయక సంఘాల మహిళలకు ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించాలి**

**- బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.**

ఖమ్మం బ్యూరో చీఫ్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి.: రుణమాఫీ అందిన రైతులకు మరల రుణాలు ఇచ్చే విషయంలో బ్యాంకర్లు దృష్టి పెట్టాలని, ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు ప్రాధాన్యత ఇచ్చి వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.శుక్రవారం జిల్లా కలెక్టర్, కలెక్టరేట్ సమావేశ మందిరంలో, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ , రుణమాఫీ జరిగిన రైతులకు సదరు ఫలితం దక్కేలా రుణాలు రెన్యువల్ చేయడం, వరద బాధితులకు వస్తున్న సహాయ సొమ్ము లావాదేవీలు త్వరితగతిన పూర్తి చేయడంలో బ్యాంకర్ల పని తీరును కలెక్టర్ ప్రశంసించారు. బ్యాంకర్ల సహకారంతో వరద బాధితులకు ప్రభుత్వ సహాయం త్వరగా అందించామని అన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించేందుకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ తెలిపారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్ల గ్రౌండింగ్ విజయవంతంగా చేశామని, ప్రస్తుతం గ్రౌండ్ చేసిన యూనిట్లకు అవసరమైన సహాయ సహకారాలు,సలహాలు, ఆర్థిక అక్షరాస్యత అందించాలని కలెక్టర్ సూచించారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద యూనిట్లు ఏర్పాటు చేసిన స్వశక్తి మహిళా సంఘాలతో బ్యాంకర్లు అవగాహన కార్యక్రమం చేపట్టి ఖాతాల నిర్వహణ, ప్రభుత్వ పన్నులు, వ్యాపారం నిర్వహణ, విస్తరణకు చేయాల్సిన కృషి, మొదలగు వాటిపై ట్రైయినర్లు వివరించేలా చూడాలని అన్నారు. జిల్లాలో యువత, మహిళలు ముద్రా రుణాలు, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ఉపాధి కల్పన మొదలగు పథకాల ద్వారా ప్రారంభించిన యూనిట్ల స్థితిగతుల సమీక్ష చేయాలని అన్నారు. వ్యవసాయ ఆధారిత యూనిట్ల ఏర్పాటుకు ఆసక్తిగా ఉన్న రైతులకు అవసరమైన సలహాలు అందించాలని అన్నారు. బ్యాంకర్లు క్షేత్రస్థాయిలో నిర్వహించే ఆర్థిక అక్షరాస్యత కార్యక్రమాలలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను వివరించాలని అన్నారు. మండల సమాఖ్య సంఘాలతో కూడా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, రుణమాఫీకి సంబంధించి సాంకేతికత సమస్యలు ఉన్న బ్యాంకు ఖాతాల వివరాలను సంబంధిత బ్యాంకు మేనేజర్ లు అప్ డేట్ చేయాలని అన్నారు. రుణమాఫీ పూర్తయిన రైతులకు పంట రుణాలు జారీపై దృష్టి సారించాలని అన్నారు. చిన్న సూక్ష్మ తరహా పరిశ్రమల ఏర్పాటుకు బ్యాంకర్లు సంపూర్ణంగా సహకరించాలని, ముద్ర రుణాలకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం నూతన మార్గదర్శకాలను దృష్టిలో ఉంచుకొని రుణ పరిమితి పెంచాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజలలో ఆర్థిక అక్షరాస్యత పెంచే దిశగా క్యాంపులను విస్తృతంగా నిర్వహించాలని బ్యాంకర్లకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్డీవో ఆర్. సన్యాసయ్య, ఎల్డిఎం శ్రీనివాస్ రెడ్డి, ఎస్బిఐ ఆర్ఎం లింగ స్వామి, యుబిఐ ఏజిఎం సుధాకర్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, బ్యాంక్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

---

## నివాసం ఒక వార్డులో - ఓటు హక్కు మరో వార్డులో.. అధికారుల తీరుతో గందరగోళం.

కారేపల్లి,సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి: గత 20 సంవత్సరాలుగా తాము ఇదే కాలనీలో ఇదే వార్డు (8వ)లో ఉంటున్నామని,మా ప్రమేయం లేకుండా వేరే వార్డుకి ఓట్లు ఎలా బదిలీ అవుతాయని ఓటర్లు అధికారులను ప్రశ్నిస్తున్నారు.స్థానిక సంస్థల ఎలక్షన్ కు ముందు అధికారుల తీరుతో నివాసం ఒక వార్డు అయితే ఓటు హక్కు వినియోగం మరో వార్డులో చెల్లే విధంగా వార్డుల విభజన జరిగిందని ఓటర్లు తమ ఆవేదన వ్యక్తపరుస్తున్నారు.వివరాల్లోకి వెళితే సింగరేణి మండల కేంద్రం కారేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ప్రభుత్వ సూచనలతో కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండాలనే ఉద్దేశంతో ఓటర్ల మర్జింగ్ ప్రక్రియను చేపట్టారు.బూత్ లెవెల్ ఆఫీసర్లతో వేరే వార్డులో ఉన్న తమ కుటుంబాలను అందరినీ ఒకే వార్డులో ఉంచే ప్రయత్నం చేశారు.కానీ బీసీ కాలనీకి చెందిన సుమారు 120 మంది ఓటర్ల జాబితా 8వ వార్డు నుండి తొమ్మిదో వార్డులోకి మారడంతో అక్కడి ప్రజలు అవాక్కయ్యారు.తాము ఊహ తెలిసినప్పటి నుంచి బీసీ కాలనీలోనే ఉంటూ ఈ వార్డు (8వ) నుండి ఓటు హక్కును వినియోగించుకుంటున్నామని,మాకు తెలియకుండా మా ఓట్లను 9వ వార్డు కి ఎలా మారుస్తారని అధికారులను ప్రశ్నిస్తున్నారు.అధికారులు చేసిన పనికి తాము ఒక వార్డులో నివసిస్తూ వేరొక వార్డులో ఓటు హక్కును వినియోగించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.కాలనీ అభివృద్ధి కోసం కలిసికట్టుగా పనిచేసుకుంటున్న మమ్మల్ని వేరే వార్డుకి మరల్చడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నిస్తున్నారు. కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఒకే దగ్గర మర్జింగ్ చేయాల్సింది పోయి



ఇలా అస్తవ్యస్తంగా వార్డుల విభజన చేయడం ఏమిటని తమ ఆవేదనను మీడియా ముందు వెళ్ళబోసుకున్నారు.అనంతరం తాము నివాసం ఉంటున్న వార్డులోనే ఓటు హక్కు కావాలని దరఖాస్తులను గ్రామపంచాయతీ కార్యదర్శి నవీన్ కు అందజేశారు.కాగా స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని రాజకీయ నాయకుల ప్రోత్బలంతో ఈ విధంగా వార్డుల విభజన జరిగిందా..? అనే మీ మాంసలో బీసీ కాలనీ ప్రజలు చర్చించుకుంటున్నారు.

**సమస్యను పరిష్కరిస్తాం :ఇన్చార్జ్ ఎంపీడీవో రమేష్**

ఈ విషయంపై ఇంచార్జ్ ఎంపీడీవో రమేష్ ను వివరణ కోరగా అలా చేయలేదని కుటుంబ సభ్యులందరూ ఒకే వార్డులో ఉండేలా మర్జింగ్ చేయడం జరిగిందని అన్నారు.వార్డుల మార్పు పై అభ్యంతరాలుంటే గ్రామపంచాయతీలో దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తుల పరిశీలించి,సమస్యను పరిష్కరిస్తామని అన్నారు.

---

## ఫకీరయ్య మృతదేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే... మట్టా.



సత్తుపల్లి సెప్టెంబర్20 ప్రజా జ్యోతి. : పట్టణంలోని యూ.పీ.ఎస్ పాఠశాలలో అటెండర్ గా పనిచేసిన ఫకీరయ్య అనారోగ్యంతో గురువారం రాత్రి మృతి చెందగా, విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆయన పార్థివ దేహానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులకు సంతాపం,సానుభూతి వ్యక్తం చేశారు. మృతి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులకు ఓదార్పునిచ్చారు. ఆమె వెంట పట్టణ, మండల, కాంగ్రెస్ నాయకులు,కాలనీ వాసులు ఉన్నారు.

# ఎండుతున్న పంట పొలాలు



### సాగర్ నీరు తక్షణమే అందించాలి
### జల వనరుల శాఖ ఈఈ కి వినతి పత్రం అందజేత

కల్లూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): వేలాది రూపాయలు పెట్టుబడి పెట్టి సాగు చేసిన పంట పొలాలు నీరు లేక కళ్ళ ముందే ఎండుతుంటే ఆగ్రహించిన రైతులు సాగర్ కాలువకు పడిన గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణమే సాగునీరు విడుదల చేసి పంటలను కాపాడాలని బీ ఆర్ ఎస్ ఆధ్వర్యం లో కల్లూరు ఎన్ఎస్పి ఇరిగేషన్ కార్యాలయం వద్ద రైతులు ఆందోళన చేపట్టారు.ఎన్ ఎస్పి కార్యాలయం ముందు కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేక నినాదాలు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ లో సాగు చేసిన వరి ప్రస్తుతం పొట్ట దశలో ఉందని,సాగునీరు లేక ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ముగ్గురు మంత్రులు ఉండి కూడా ఉపయోగం లేదని రైతుల



పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం వైఖరిని ఖండిస్తూ మండి పడ్డారు.సీతారామ ప్రాజెక్టు ను హడావిడిగా ప్రారంభించి ఆర్భాటం చేయడమే కానీ ప్రయోజనం లేదన్నారు.తల్లాడ కల్లూరు పెనుబల్లి మండలాల్లో వరితోపాటు మిర్చి,పత్తి,ఇతర పంటలకు సైతం నీరు అందక ఎండిపోతున్నాయి అని తెలిపారు.ఇటీవల కురిసిన వర్షాలతో సాగర్ కాలువకు గండ్లు పడటం వల్ల,పంట పొలాల్లో చుక్క నీరు లేకుండా పోయిందని,అధికారుల మధ్య సమన్వయం లేకపోవటంతో రైతులు ఇలాంటి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.పొట్ట దశలో ఉన్న పంట పొలాలను కాపాడేందుకు గండ్లను మరమ్మత్తులు చేసి తక్షణం సాగర్ జలాలను విడుదల చేయాలని రైతులు జలవనరుల శాఖ ఈఈ లక్ష్మీనారాయణకు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు పాలెపు రామారావు,కట్ట అజయ్ కుమార్, లక్కినేని రఘు,కాటంనేని వెంకటేశ్వరరావు,షేక్ కమ్లి, పెడకంటి రామకృష్ణ,కొరకొప్పు ప్రసాద్,సిహెచ్ కిరణ్,రైతులు వల్లభనేని రవి,దేవరపల్లి భాస్కరరావు నర్వనేని అంజయ్య గొల్లమందల ప్రసాద్ రావి సూర్యనారాయణ పెద్దబోయిన మల్లేశ్వరరావు వాసిని నారాయణరావు జక్కంపూడి కిషోర్ వల్లభనేని శ్రీనివాసరావు, కుక్క అంజన్ రావు,బండి వెంకటి, జానపాటి రామారావు,కస్తాల రాజేంద్రప్రసాద్ మోదుగు వీరయ్య తాళ్లూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలో బోనకల్ గురుకుల విద్యార్థికి సిల్వర్ మెడల్



బోనకల్,సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే బీసీ వెల్ఫేర్ జూనియర్ కాలేజ్ కీ చెందిన విద్యార్థి డి.మధు వర్మ 19వ తేదీ గురువారం హైదరాబాద్ ఉస్మానియా యూనివర్సిటీలో నిర్వహించిన తెలంగాణ స్టేట్ జూనియర్ అతేలేటిక్స్ చాంపియన్షిప్లో లాంగ్ జంప్ విభాగంలో సిల్వర్ మెడల్ సాధించడం జరిగింది.సిల్వర్ మెడల్ సాధించిన మధు వర్మను ఖమ్మం జిల్లా ఆర్సీఓ భూక్యా రాణి, కళాశాల ప్రిన్సిపాల్ సుష్మా అభినందలు తెలియజేశారు.ఇందుకు కృషిచేసిన కళాశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పేరబత్తిన వెంకట్రావుకి అధ్యాపక బృందం అభినందనలు తెలియచేశారు.

# ఉపాధ్యాయులు వంద శాతం హాజరవ్వాలి.

### - షెడ్యూల్, చర్చించే ఎజెండా అంశాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలి.
### - ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు, బోధనపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.
### - ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం పెంచాలి.
### - విద్యా శాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి.: తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశాలకు ఉపాధ్యాయులు ఖచ్చితంగా హాజరవ్వాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శుక్రవారం, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, టెలీ కాన్ఫరెన్స్ ద్వారా విద్యాశాఖ అధికారులు, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం (పిటిఎం) ల ప్రాధాన్యత ను ప్రతి ఉపాధ్యాయులు అర్థం చేసుకోవాలన్నారు. పిటిఎం ల నిర్వహణ కు షెడ్యూల్, ఎజెండా అంశాలు ముందస్తుగా సిద్ధం చేసుకోవాలన్నారు. విద్యార్థి వారిగా చదువు తీరును చర్చించాలన్నారు. విద్యార్థి వారిగా, వారి తల్లిదండ్రులతో చర్చించేటప్పుడు, ఆ విద్యార్థి ఏ ఏ సబ్జెక్ట్ లో వెనుకబడి వున్నాడో తెలియజేయాలన్నారు. ముందుగానే హెూంవర్క్ ఇచ్చి, ఇంటికి పంపాలన్నారు. హెూంవర్క్ పనితీరు పై, క్లాస్ రూం లో వచ్చిన మార్కులపై విద్యార్థి వారిగా చర్చించాలన్నారు.క్లాస్ రూమ్ లోనే తల్లిదండ్రులను కూర్చోబెట్టి, ఒక చిన్న డెమో క్లాస్ నిర్వహించాలన్నారు. క్లాస్ రూమ్ లో క్రొత్తగా ఏర్పాటు చేసిన పరికరాలు, పోస్టర్లు, బెంచీలు, టిఎంఎల్ లపై వివరించాలన్నారు. గతంలో ఎలా బోధించేవారు, ఇప్పుడు ఎలా బోధిస్తున్నారు, వచ్చిన మార్పులపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. చురుకైన విద్యార్థి, వెనుకబడిన విద్యార్థితో జతచేయడం వల్ల ఒకరి నుండి ఒకరు నేర్చుకొనే అవకాశం కలుగుతుందన్నారు. క్లాస్ రూమ్ లో సౌకర్యాలు



ఐఎఫ్ బి లు, లైట్లు, ఫ్యాన్లు, డ్యూయల్ డెస్క్ లు, పెయింటింగ్, కొత్త చార్ట్స్ తదితరాలు చూపించి, పాఠశాల వాతావరణం లో వచ్చిన మార్పులు తెలియజేయాలన్నారు. మన ఊరు-మన బడి, అమ్మ ఆదర్శ పాఠశాలలు కార్యక్రమం ద్వారా నిర్మించుకున్న టాయిలెట్లు, తరగతి గదులు, త్రాగునీటి వసతి, హ్యాండ్ వాష్ సదుపాయాలు తదితర కొత్తగా చేపట్టిన మౌళిక వసతులు తల్లిదండ్రులకు చూపాలన్నారు. పిటిఎం ముగింపు కు ముందు చిన్న చిన్న కార్యకలాపాలు ఆటల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టి, చిన్న చిన్న బహుమతులు అందజేసి, ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రుల్లో సానుకూల దృక్పథం కలిగేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో వసతులు పెరిగాయి, బోధన మెరుగుపడింది, ఉపాధ్యాయులు పిల్లలపై శ్రద్ధ పెడుతున్నారనే భావన తల్లిదండ్రుల్లో రావాలని, దీనితోనే నమ్మకం కలిగి, నమోదులు పెరుగుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లో నిష్ణాతులైన ఉపాధ్యాయులతో మెరుగైన బోధన లభిస్తుందని నమ్మకం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. ఇటీవలి వరద ముంపునకు గురైన పాఠశాలల విద్యార్థులకు పాఠ్య, నోట్ పుస్తకాలు, బ్యాగ్, పెన్సిల్, పెన్నుల పంపిణీ చేపట్టినట్లు, ఇంకనూ అందని వారికి వెంటనే పంపిణీకి చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అన్నారు. టెలీ కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, దశరా సెలవుల తర్వాత ఎంపిక చేసిన పాఠశాలల్లో సెల్ఫ్ డిఫెన్స్ క్లాసుల నిర్వహణ చేపట్టనున్నట్లు, ఇట్టి విషయమై పిటిఎం లలో చర్చించాలని అన్నారు. తక్కువ హాజరు ఉన్న పాఠశాలలను సందర్శించి, హాజరు పెరుగుదలకు చర్యలు చేపట్టనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు.ఈ టెలీ కాన్ఫరెన్స్ లో జిల్లా విద్యాధికారి సోమశేఖరశర్మ, ఆర్ఎంఓ రాజశేఖర్, ఏఎంఓ రవి, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణే రక్షక బటుల బాధ్యత ..ఎస్సై షాకీర్






కల్లూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): ప్రజలను రక్షించడమే రక్షక బటుల బాధ్యత అని ఎస్ఐ షాకీర్ అన్నారు.పోలీసుల సూచనలు పాటిస్తూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకున్నట్లయితే దొంగతనాలు అరికట్టవచ్చని అన్నారు.గుర్తు తెలియని ఇద్దరు వ్యక్తులు పల్సర్ మోటార్ సైకిల్ పై మండలంలో తిరుగుతూ దొంగతనాలకు పాల్పడుతూ ఒంటరిగా ఉన్న మహిళలు, పురుషులను టార్గెట్ చేసి వారి మెడలో ఉన్న బంగారు ఆభరణాలను తెంపుకొని పోతున్నారని తమాచారం తెలిసింది.అనుమానిత వ్యక్తులు ఎవరైనా మీ పరిసర ప్రాంతాలలో తిరుగుతున్నట్లయితే వెంటనే 100 కి లేదా కల్లూరు పోలీస్ స్టేషన్ కి సమాచారం అందించాలని ఎస్సై షాకీర్ మండల ప్రజలకు తెలియజేశారు.ఒంటరిగా ఇళ్లల్లో ఉండే మహిళలు గమనించాల్సిన విషయం ఏమంటే ఎవరైనా ఇంటి దగ్గరికి వచ్చి తలుపు తట్టిన వారిని పూర్తిగా గమనించి తెలిసిన వారు అయితేనే వారిని ఇంట్లోకి ఆహ్వానించాలని లేదంటే వారిని వెనక్కి పంపించాలన్నారు. కుటుంబ సమేతంగా వెళ్లాల్సివస్తే ఇంటి ప్రక్కన వారికి చెప్పి వెళ్లాలని అలాగే తమ విలువైన వస్తువులు నగదు బ్యాంకు లాకర్లలో భద్రపరచుకోవాలని తెలిపారు.ఇలా చేయడం వల్ల దొంగతనాలు అరికట్టవచ్చని ప్రజలకు తెలియజేశారు.

## మండల స్థాయి క్రీడా పోటీల్లో ప్రథమ,ద్వితీయ స్థానాలు సాధించిన బీసీ వెల్ఫేర్ విద్యార్థులు




బోనకల్,సెప్టెంబర్20, ప్రజా జ్యోతి:మండల స్థాయి క్రీడా పోటీలను మండల పరిధిలోని చిరునోముల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఎఫర్ట్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో నిర్వహించటం జరిగింది.ఈ మండల స్థాయి పోటీలలో మహాత్మ జ్యోతిబాపూలే బోనకల్ విద్యార్థులు విజేతలుగా నిలిచారు.కబడ్డీ, కోకో,వాలీబాల్,షాట్ పుట్ విభాగంలో ప్రథమ,ద్వితీయ బహుమతులు సాధించడం జరిగింది. బహుమతులు సాధించిన విద్యార్థులను ఖమ్మం జిల్లా కొత్తగూడెం బీసీ గురుకుల పాఠశాలల ఆర్సిఓ బ్యాలా రాణి,పాఠశాల ప్రిన్సిపల్ ఎల్ జ్యోతిర్మయి,పిఈటి వి నరేష్ ,ఏటీపీ రామారావు, ఉపాధ్యా యులు పరమేశ్వర్, నాగేశ్వరరావు, ప్రవీణ్, రవికుమార్, వెంకటేశ్వ ర్లు, సురేష్ కుమార్ పాఠశాల సిబ్బంది అభినందనలు తెలియజేశారు.

## చెన్నూరు హైస్కూల్ కు లాప్టాప్ వితరణ



కల్లూరు సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కంప్యూటర్ విద్యపై అవగాహన పెంచుకునేందుకు ఐడియాస్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో సుమారు 40 వేల రూపాయల విలువ కలిగిన లెనోవో కంపెనీ లాప్టాప్ ను శుక్రవారం వితరణగా అందజేశారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఎన్టీఆర్ జిల్లా తిరువూరుకు చెందిన ఐడియాస్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ అవ్వాలి శౌరి మాట్లాడుతూ బెంగళూరుకు చెందిన ఈ విద్యాలోక వారి సహకారంతో ఆంధ్ర,తెలంగాణ రాష్ట్రాలలోని పలు ప్రభుత్వ విద్యా సంస్థలకు లాప్టాప్ లు ఉచితంగా అందజేస్తూ, వందలాదిమంది విద్యార్థులకు కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ హై స్కూల్ చెన్నూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పోట్రూ మధు,ఈ విద్య లోక కోఆర్డినేటర్ కొంగల రవిబాబు,కంప్యూటర్ టీచర్ బంకా సుజాత,పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాయిస్ఫూర్తి కళాశాలలో అతిథి అధ్యాపకుల శిక్షణ తరగతులు.

సత్తుపల్లి రూరల్, సెప్టెంబర్ 20: (ప్రజా జ్యోతి) మండల పరిధిలోని గంగారం సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో సెక్రెటరీ, కరెస్పాండెంట్ దాసరి ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ మూడవ సంవత్సర విద్యార్థినీ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించారు. దీనిలో భాగంగా గంగారం 132/33కేవీ ఏ.ఈ వై.విజయ్ చరణ్ సబ్ స్టేషన్ ఉపయోగం గూర్చి మాట్లాడుతూ పరికరాలు డిస్ట్రిబ్యూషన్, మెయింటెనెన్స్, విద్యుత్తును వివిధ ఓల్టేజ్ ల వద్ద సురక్షితంగా పంపిణీ చేయడానికి సబ్ స్టేషన్ సమర్థవంతంగా పనిచేస్తుందని ఓల్టేజ్ ను ఒక స్థాయి నుంచి మరొక స్థాయికి మార్చడంలో సబ్ స్టేషన్ కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా"ఊటుకూరి. శేషా రత్నకుమారి మాట్లాడుతూ ఇంజనీరింగ్ లో ఎలక్ట్రికల్ విద్యార్థులు విద్యుత్ రంగానికి వెన్నెముక లాంటి వారిని తరగతి గదిలో చెప్పిన పాఠాలు ప్రాక్టికల్ గా నేర్చుకుంటే భవిష్యత్తులో రాణిస్తారని సూచించారు. ట్రిపుల్ ఈ విభాగ ఇంచార్జ్ కె. రామకృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ అతిథి అధ్యాపకుల పాఠ్యాంశాల వల్ల విద్యార్థులు పలు మెలుకువలు నేర్చుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



## పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు పూర్తి చేసి నీళ్ళందించాలి.






- యుద్ధ ప్రాతిపదికన రాత్రి వరకు పనులు పూర్తి చేసి పంట పొలాలకు నీళ్లు వదలాలి.
- పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్.

పాలేరు, సెప్టెంబరు20, ప్రజాజ్యోతి : యుద్ధ ప్రాతిపదికన పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందజేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం పాలేరు ఎడమ కాల్వ కెనాల్ బెడ్ పనులు జరిగే ప్రదేశాన్ని పరిశీలించారు. కెనాల్ బెడ్ 6 మీటర్ ల మేరకు పనులు చేయాల్సి ఉండగా, మూడు మీటర్ లకు పైగా పనులు పూర్తి అయినట్లు ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్ కలెక్టర్ కు తెలిపారు. కెనాల్ బెడ్ పనులు రాత్రి వరకు పూర్తి చేసి వెంటనే రైతులకు సాగునీరు వదలాలని కలెక్టర్ ఆదేశించారు.పనుల పరిశీలన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట ఇరిగేషన్ ఇఇ అనన్య, అధికారులు, తదితరులు ఉన్నారు.

## రోషమ్మకు నివాళులర్పించిన ఎమ్మెల్యే రాగమయి దంపతులు..



తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని అన్నారుగూడెం సొసైటీ డైరెక్టర్ గోవిందు శ్రీనివాసరావు మాతృమూర్తి రోషమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, రాష్ట్ర నాయకులు మట్టా దయానంద్ దంపతులు హాజరై ఆమె మృతదేహానికి పూలమాలలువేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సంతాప సానుభూతిని వ్యక్తం చేశారు. నివాళులర్పించిన వారిలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ భాగం నీరజ, అన్నారు గూడెం మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, నాయకులు మారెళ్ళ లక్ష్మణరావు, దుండేటి వీరారెడ్డి, కొమ్మినేని వెంకటేశ్వరరావు కేవీ, మారెళ్ల మల్లిఖార్జున్ రావు, దగ్గుల రఘుపతి రెడ్డి, తుమ్మలపల్లి రమేష్, రాయల రాము, దీవెల కృష్ణయ్య, తదితరులు ఉన్నారు.

## ఖానాపురం సెక్రటరీలకు వీడ్కోలు..



కొత్త సెక్రెటరీ స్వాగత్ సన్మానం..

ముదిగొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి) : ముదిగొండ మండల పరిధిలోని ఖానాపురం గ్రామంలో బదిలీపై వెళ్తున్న గ్రామ పంచాయితీ కార్యదర్శి ఎం భాగ్యలక్ష్మి కి గ్రామ మాజీ సర్పంచ్ మాలోజి గోవింద్ ఉష, నాయకులు పసుపులేటి వెంకట్ ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించి వారికి శాలువాతో సత్కరించి పూల బొకేతో వీడ్కోలు పలికారు.. ఈ సందర్భంగా కార్యదర్శి గ్రామానికి చేసిన సేవలను గుర్తు చేసుకొని వారి సేవలను కొనియాడారు.. అనంతరం అదే గ్రామానికి నూతనంగా విచ్చేసిన గ్రామ పంచాయతీ సెక్రటరీ నాగశ్రీ ని సైతం శాలువాతో సత్కరించి పూల బొకేతో స్వాగతం పలికారు..ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు,ఉపాధ్యాయులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా అవగాహన కల్పించిన ఏసీడీపీఓ.

ముదిగొండ సెప్టెంబర్ 20(ప్రజా జ్యోతి): 7వ జాతీయ పోషణ మాసం సందర్భంగా న్యూ లక్ష్మీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయురాలు మైత్రి అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేశారు.. ఈ సందర్భంగా ఏసీడీపీఓ శారద శాంతి మాట్లాడుతూ 14 సంవత్సరాల బాలికలకు రక్త హీనత లక్షణాలు,కారణాలు, నివారణపై అవగాహన కల్పించారు.పోషణ మాసం సందర్భంగా సమతులాహారం గురించి, బి.ఎం.ఐ, ఎత్తుకు తగ్గ బరువు,ఆ వయస్సు లో ఎంత ఎత్తు,బరువు ఉండాలి అనే విషయం గురించి తెలియజేసారు..విటమిన్ ఎన్ని రకాలు, ఏ విటమిన్ లోపం వల్ల ఏ ఏ జబ్బులు వస్తాయి రాకుండా ఎలాంటి ఆహార పదార్థాలు తినాలి అనే విషయం గురించి చెప్పటం జరిగింది.. పీరియడ్స్ టైం లో ఉపయోగించే శానిటరీ నాప్కిన్స్ గురించి



బాలికలకు తెలియ జేయటం జరిగింది..ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ ఐసీడీఎస్ బి గోపమ్మ, అంగన్వాడీ టీచర్లు, షేక్ షహనాజ్ బేగం, శోభ, గ్రామ దీపిక కొట్టె సుభాషిణి, సైన్స్ టీచర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

# నయబజార్ పాఠశాలను అన్ని విధాలా అభివృద్ధి చేస్తాం








**తుమ్మల యుగంధర్**

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: నయాబజార్ పాఠశాలలో తుమ్మల యుగంధర్ యువసేన ఆధ్వర్యంలో జరిగిన వరద బాధిత విద్యార్థులకు నోటు పుస్తకాలు మరియు వరదల్లో పూర్తి స్థాయిలో దెబ్బతిన్న కంప్యూటర్ల స్థానంలో కొత్త కంప్యూటర్లను పంపిణీ చేసే కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు శ్రీ తుమ్మల నాగేశ్వరరావు తనయుడు డాక్టర్ తుమ్మల యుగంధర్ అన్నారు. శుక్రవారం నయాబజార్ కాలేజీకి జరిగిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇటీవల వరదల కారణంగా దెబ్బతిన్న నయాబజార్ పాఠశాలను జిల్లాకే తలమానికంగా తీర్చి దిద్దుతామని,పాఠశాల ప్రాంగణాన్ని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దుతామని,సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తానని,కూలిన ప్రహరీ గోడను వెంటనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అంతే కాకుండా వరద బాధిత విద్యార్థులకు అండగా వుంటానని, ఈ పోటీ ప్రపంచంలో విద్యార్థులకు చదువే పరమావధి కావాలని, నీట్, ఐఐటి లాంటి పోటీ పరీక్షల్లో సత్తాచాటుకుని, సీట్లు సాధించి, కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రులకు ఆసరాగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ వసతి గృహంలో వుంటున్న రెండు వందల యాభైమంది పేద విద్యార్థులకు నోట్ పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు సుధారాణి, కళాశాల ప్రిన్సిపల్ కె.రామారావు, కార్పొరేటర్ రఫీదా ముస్తావ, నాళం సతీష్, తమ్మిశెట్టి పరుశురాం తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వరద బాధితుల సహాయార్థం సాంస్కృతిక సారథి కళాకారుల చేయూత

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: ఇటీవల మున్నేరు వరదల ముంపు బాధితుల సహాయార్థం సాంస్కృతిక సారథి, జానపద కళాకారులు తమ వంతుగా ఖమ్మం నగరంలో గత మూడు నాలుగు రోజులుగా విరాళాలు సేకరించగా, వచ్చిన 50 వేల రూపాయలను శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ ముజ్మిల్ ఖాన్ కి అందజేశారు. వరద బాధిత నిరుద్యోగ కళాకారులు పిడియాల రాము, పెద్దపాక విజయ్, గుడిపల్లి పుల్లారావు, ఎల్లూరి మధు, చల్లా రంగ, మొగిలి వెంకటేశ్వర్లు, వరియోగుల స్వాతిలతో పాటు, బాధిత కళాకారులకు నిత్యావసర సరుకులు అందజేశారు. వరద బాధితుల సహాయార్థం అందించిన 50 వేల రూపాయల సహాయానికి జిల్లా కలెక్టర్, సాంస్కృతిక సారథి, జానపద కళాకారులను ఈ సందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పల్లె పాటల పాగి, మిమిక్రీ సుధాకర్, పరకాల అజయ్, కాల్వకట్ల జాన్, పిడియాల లక్ష్మణ్, ఆరెంపుల సతీష్, ఆదెర్ల శంకర్, అద్దంకి



నరసింహారావు, మేడ ముత్తయ్య, బొమ్మెర ముత్యం, నకిరికంటి వెంకటేశ్వర్లు, దప్పుశివ, గుంటి గురవయ్య, పోలూరి రాము, నారాటి చంద్రమోహన్, గాదరి వెంకట్ తదితర కళాకారులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు..



తల్లాడ ఎస్సై కొండల్ రావు..

తల్లాడ, సెప్టెంబర్ 20 (ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలో అక్రమంగా ఇసుకను తరలిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తల్లాడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ బి. కొండలరావు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మండలంలోని గొల్లగూడెం కట్టలేరు వాగునుండి అక్రమంగా ఇసుకను తరలిస్తున్నారనే సమాచారం తన దృష్టికి వచ్చిందన్నారు. ట్రాక్టర్ల యజమానులను పిలిపించి హెచ్చరించడం జరిగిందని, ఎవరైనా నిబంధనలు అతిక్రమిస్తే ఊరుకోనన్నారు. ఎవరికైనా ఇసుక కావాల్సి వస్తే సంబంధిత అధికారులు అనుమతి తీసుకొని వెళ్లాలని సూచించారు. అక్రమంగా ఇసుకను రవాణా చేస్తే తన దృష్టికి తీసుకురావాలన్నారు. శాంతి భద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

# ఓటరు జాబితాలో మార్పులు చేయాలని తాసిల్దార్ కు వినతి.



ముదిగొండ సెప్టెంబర్20(ప్రజా జ్యోతి): మండలపరిధిలో న్యూలక్ష్మీపురం గ్రామపంచాయతీ ఓటర్ల జాబితాలో మార్పులు,చేర్పులు చేయాలని కోరుతూ తాసిల్దార్ కె సునీత ఎల్జిబెత్ కు శుక్రవారం బిఎస్పి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. 20 సంవత్సరాల క్రితం గ్రామానికి జీవనోపాధి కోసం వలస వచ్చిన కొంతమంది ఓటర్లపై పున సమీక్ష చేసి గ్రామంలో లేనటువంటి వ్యక్తుల పేర్లను ఓటర్ జాబితా నుండి తొలగించాలని తాసిల్దార్ సునీతకు దృష్టికి బి ఎస్పీ నాయకులు తీసుకెళ్లారు. ఈకార్యక్రమంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ పల్లెపొంగు విజయ్ కుమార్, మండల మాజీ అధ్యక్షులు పల్లెపొంగు రాజశేఖర్ పాల్గొన్నారు.

# బాణాపురంలో ఉరిపెట్టుకొని యువకుడు ఆత్మహత్య.



ముదిగొండ సెప్టెంబర్20(ప్రజా జ్యోతి): మండలపరిధిలో బాణాపురం గ్రామానికి చెందిన మాదాసు నరేష్ (35) అనే యువకుడు మానసిక స్థితి బాగలేక శుక్రవారం తన ఇంట్లోనే ఎవరూ లేని సమయంలో ఉరి పెట్టుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడు నరేష్ కు భార్య,ముగ్గురు పిల్లలు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో రైతు మృతి.



కారేపల్లి , సెప్టెంబర్ 20,ప్రజాజ్యోతి: విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన శుక్రవారం సింగరేణి మండలంలో చోటుచేసుకు ంది. దీనికి సంబంధించి గ్రామస్థులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని చిన్న మడంపల్లి గ్రామపంచాయతీ కొత్తూరు తండా గ్రామానికి చెందిన ధారావత్ హాథిరాం(40) వ్యవసాయ పనుల నిమిత్తం శుక్రవారం మధ్యాహ్నం తన చేనుకు వెళ్లి విద్యుత్ ఘాతానికి గురై మృతి చెందాడు. హథిరం కు భార్య నాగమణి, కుమార్తె దీక్ష, కుమారుడు భవ్యన్ లు ఉన్నారు. కాగా హథిరం మృతి పట్ల గ్రామంలో భిన్న కథనాలు వినిపిస్తున్నాయి. హథిరాం వ్యవసాయ భూమికి సమీపంలో మరొకరు కోతుల కోసం ఏర్పాటుచేసిన విద్యుత్ తీగ తగిలి హథిరాం మృతి చెందినట్లు గ్రామంలో గుసగుసలు వినిపిస్తున్నాయి.

## ఓవర్సీస్ విద్యానిధి ఉపకార వేతనాలకు దరఖాస్తు చేసుకోవాలి

**జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి**

ఖమ్మం, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: 2024-25 విద్యా సంవత్సరానికి గాను మహాత్మా జ్యోతిబా పూలే ఓవర్సీస్ విద్యా నిధి పథకం క్రింద ఉపకార వేతనాలకు అక్టోబర్ 15 వరకు దరఖాస్తు చేసుకొనుటకు ప్రభుత్వం అవకాశం కల్పించినట్లు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి జి. జ్యోతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ, ఈబీసీ కులాలకు చెందిన అర్హులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ పాస్ వెబ్ సైట్ https://telanganaepass.cgg.gov.in లో దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారిణి ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## రైల్వే ఆస్తులను నష్టపరిస్తే కఠిన చర్యలు తప్పవు



**రైల్వే రక్షక దళం ఇనస్పెక్టర్ సురేష్ బాబు**

బోనకల్, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి: భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛత హి సేవా కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఖమ్మం రైల్వే రక్షక దళం ఇనస్పెక్టర్ సురేష్ బాబు ఆధ్వర్యంలో పరిసరాల స్వచ్ఛత పై అవగాహన కార్యక్రమంను గ్రామ పంచాయితీ పరిధిలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఒక్కరూ వారి ఇంటిని, పరిసరాలను, వారి గ్రామాలను శుభ్రంగా వుంచుకోవాలి అని, తద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చునని తెలిపారు.అదే విధంగా చెత్తను రైల్వే పరిసరాలలో వేయవద్దని అలా చేస్తే జరిమానా విధిస్తామని తెలిపారు. వెళ్తున్న రైలు బండ్ల పై రాళ్ళు విసరడం, రైలు పట్టాలపై రాళ్ళు,ఇనుప వస్తువులు పెట్టడం చట్టప్రకారం నేరమని, అలాంటి వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆర్.పి.యఫ్ ఇనస్పెక్టర్ స్వచ్ఛత పై ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్ర్యమంలో ఏ. ఎస్. ఐ లు శ్రీ. మొదింసా , ప్రసన్న కుమార్,సిబ్బంది హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ మహేష్ పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే ఎర్రజెండా బాట పట్టాలి






**మార్క్సిజమే ప్రతి సమస్యకు పరిష్కారం**

**సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**అట్టహాసంగా ప్రారంభమైన సిపిఎం శాఖ మహాసభలు**

ఖమ్మం టౌన్, సెప్టెంబర్ 20, ప్రజా జ్యోతి: ప్రజా సమస్యల పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరు ఎర్ర జెండా బాట లో నడవాలని సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు పిలుపు నిచ్చారు. స్థానిక ఖమ్మం త్రీ టౌన్ లో ఆదిలక్ష్మి కోల్డ్ స్టోరేజ్ లో 29వ డివిజన్ , మిర్చి ఎగుమతి, కోల్డ్ స్టోరేజ్ శాఖల మహాసభలు మేడబోయిన లింగయ్య , మీనాల మల్లికార్జున్, ఎచ్చ బుజ్జి, ఎచ్చ పిరయ్య అధ్యక్షతన ప్రారంభమైనాయి. ఈ మాసభల ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరావు, మాట్లాడుతూ దేశంలో రాష్ట్రంలో ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపించారు. కనీసం పాలక పార్టీలు వారు సమస్యల వైపు కనీసం కన్నెత్తి చూడటం లేదని చెప్పారు ఎర్రజెండా పార్టీ మాత్రమే ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజల పట్ల నిలబడుతుందని తెలిపారు. సిపిఎం పార్టీ ప్రజలకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన ముందు ప్రజల పక్షాన నిలబడుతుందని వివరించారు. ఈ దేశంలో విద్యార్థులు యువకులు మహిళలు రైతు కార్మికులు కష్టజీవుల పక్షాన న్యాయం కోసం నిలబడుతుందని తెలిపారు. ఏ సమస్యలు పరిష్కారం కావాలని సిపిఎం నిర్వహించే పోరాటాలు ప్రజలు పాల్గొని సమస్యలు పరిష్కరించే దానికోసం అందరూ కలిసి రావాలని అని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీకాంత్ మాట్లాడుతూ సిపిఎం పార్టీ మహాసభలు ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి జరుగుతాయని ఈ మహాసభలు గ్రామం , వార్డు, స్థాయి నుంచి, మండలం, జిల్లా, రాష్ట్రం, జాతీయ, స్థాయిలో జరుగుతాయని గత మూడు సంవత్సరాలుగా పార్టీ చేసిన కార్యక్రమాలు, నిర్మాణం సమీక్షించుకొని భవిష్యత్తులో మరింత ముందుకు పోవడం కోసం అనేక చర్చలు ఈ మహాసభలో జరుగుతాయని భవిష్యత్తులో పార్టీ బలోపేతం కోసం చర్చలు జరుగుతాయని ఆయన తెలిపారు. మహాసభల లో నూతన శాఖ కార్యదర్శులు గా 29వ డివిజన్ శాఖ కార్యదర్శిగా నూకల నాగేశ్వరరావు, మిర్చి ఎగుమతి శాఖ కార్యదర్శి ఎచ్చు బుజ్జికోల్డ్ స్టోరేజ్ శాఖ కార్యదర్శిగా మీనాల మల్లికార్జున్ ఏకగ్రీవ గా ఎన్నిక కావడం జరిగింది. ఈ మహాసభ లో పాల్గొన్న నాయకులు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు, సిపిఎం త్రీ టౌన్ కార్యదర్శి భూక్యా శ్రీనివాస్ రావు, సీనియర్ నాయకులు బండారు యాకయ్య కార్యదర్శి వర్గ సభ్యులు శీలం వీరబాబు నూకల నాగేశ్వరరావు, పి స్వామి, నల్లమాస వీరస్వామి, కుర్ర రవి తదితరులు పాల్గొన్నారు

## అభయ ఫౌండేషన్ & సీడ్ యూఎస్ఏ &విహే వారిచే సరుకుల పంపిణీ







ఖమ్మం ప్రతినిధి, సెప్టెంబర్ 20, ప్రజాజ్యోతి: ఖమ్మంలో మున్నేరు వరద బాధితులకు ఖమ్మం సిటీ క్యాంపస లో వివేకానంద ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యూమన్ ఎక్సలెన్స్ లో నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమం జరిగింది . ఈ కార్యక్రమంలో విహే ఫౌండర్ దేవకి వాసుదేవరావు వితరణ కిట్లు అందజేశారు . మున్నేరు పరివాహ ప్రాంతాల లో క్షేత్రస్థాయిలో పరిశీలించి పూర్తి స్థాయిలో నష్టం జరిగిన 500 మంది బాధితులకు 10కేజీల బియ్యం , కందిపప్పు , నూనె , కారం , టీ పొడి , పసుపు , బ్లాంకెట్స్ , చాప , రెండు దిండ్లు అండ్ఆలౌట్ కూడిన కిట్టును ఇవ్వడంజరిగింది .వాసుదేవరా వు మాట్లాడుతూ ఖమ్మంలో జరిగినటువంటి ఈ విపత్తు చాలా బాధాకరమని చాలామంది నిరాశ్రయులయ్యారని వారి సహాయార్థం నిత్యావసర వస్తువులు సంబంధించిన కిట్టు ఇచ్చి తమ వంతు సహకారాన్ని అందిస్తున్నట్లు తెలిపారు . తమ ఇన్స్టిట్యూట్ ద్వారా రకరకాల శిక్షణ తరగతులను తెలుపుతున్నట్టు తెలిపారు . ఈ కార్యక్రమంలో మేళ్లచెరువు వెంకటేశ్వర్లు, చిరు వ్యాపారుల సంఘం అధ్యక్షులు మిట్టపల్లి రవి మరియు విహే సంస్థ బాధ్యులు , జయంతి పటేల్ , రాముడు (రామిరెడ్డి ) , సుధాకర్ , భద్రం , లలిత మరియు వాలంటీర్స్ పాల్గొన్నారు .

# కబడ్డీ పోటీలో శ్రీ గ్లోబల్ విద్యార్థులు విజయభేరీ...





## హోరాహోరీగా తలపడిన ఇరుజట్లు...

**చింతకాని సెప్టెంబర్ 20 ప్రజా జ్యోతి :** మండల స్థాయి క్రీడ పోటీలు రెండో రోజు శుక్రవారం లచ్చగూడెం ఉన్నత పాఠశాల ఆవరణములో హోరా హోరీగా సాగాయి....గడచిన 2 రోజులుగా చక్కని ఆటను ప్రదర్శిస్తూ ప్రేక్షకులను ఆటలు పోటీలు ఆకట్టుకున్నాయి ఈ తరహాలో విద్యార్థులను తీర్చి దిద్దిన ఆయా పాఠశాలల వ్యాయామ ఉపాధ్యాయుల ప్రత్యేక పర్యవేక్షణలో హోరా హోరీగా ఇరు జట్లు తలపడ్డాయి ఈ క్రమంలో సీనియర్ మహిళా విభాగంలో శ్రీ గ్లోబల్ విద్యార్థుల జట్టు ఫైనల్ లో జిల్లా పరిషత్ లచ్చగూడెం మహిళా జట్టుపై 34 పాయింట్లు తేడాతో గెలుపొందారు గార్లపాటి సుస్మిత కెప్టెన్ సారధ్యంలో శ్రీ గ్లోబల్ విద్యార్థులు మొదటి నుంచి లీగ్ మ్యాచ్ లో వరస విజయాలతో ఫైనల్లో చేరి ప్రత్యర్థి జట్ట అయిన లచ్చగూడెంను చిత్తుచిత్తుగా ఓడించారు

కబడ్డీ పోటీల్లో మొదటి బహుమతి సాధించిన శ్రీ గ్లోబల్ విద్యార్థులను కరస్పాండెంట్ ఇనుకుల్ల దివాకర్ రెడ్డి ప్రిన్సిపాల్ తన్నీరు రామారావు పలువురు అభినందించారు

# సాగర్ ఎడమ కాలువ గండ్లు వెంటనే పూడ్చండి.

-మొదటిపేజీ తరువాయి

రాదు , ప్రభుత్వం మరమ్మతులు కు ఆదేశించిన సకాలంలో పనులు ప్రారంభం చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఖమ్మం జిల్లాలో వైరా, మధిర సత్తుపల్లి నియోజకవర్గాల పరిధిలో పంటలకు గోదావరి జలాలు విడుదల చేయాలని డిమాండ్ చేశారు సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాల్వ, సాగర్ ఎడమ కాలువ తేడా తెలియకుండా రైతులను మభ్య పెట్టే ప్రకటనలు చేయడం సరికాదని అన్నారు, సత్తుపల్లి నియోజకవర్గం లో జూన్ మాసంలో వరి పంట వెదజల్లే పద్ధతిలో సాగు చేయడం వలన ఇప్పటికే 90 రోజులు దాటి పొట్ట దశలో ఉండి భారీ నష్టం జరుగుతుందని ఎకరాకు 25 నుంచి 30 వేల రూపాయలు పెట్టుబడి పెట్టి రైతులు పంటలు కళ్ళముందు ఎండిపోతా ఉంటే దిక్కుతోచని పరిస్థితుల్లో సాగునీరు కోసం ఎదురుచూస్తున్నారని తక్షణమే మరమ్మతులు పూర్తిచేసి సాగునీరు అందించాలని డిమాండ్ చేశారు, విద్యుత్ ట్రాన్స్ఫారాలు సకాలంలో మరమ్మతులు చేపట్టి వ్యవసాయ విద్యుత్ ఆటంకం లేకుండా సర్పంచి చేయాలని కోరారు.

రైతు సంఘం జిల్లా అధ్యక్షులు మాదిరి రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని వరదల్లో నష్టపోయిన రైతులకు నేటికీ పరిహారం అందించలేదని అన్నారు పెసర పంట తప్ప ఇతర పంటలను పరిహారం జాబితాలో చేర్చలేదని జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు సమీపంలో దెబ్బతిన్న పత్తి వరి పంటలను పరిహారం జాబితాలో చేర్చాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు తాతా భాస్కరరావు, వాసిరెడ్డి ప్రసాద్,

దగ్గి కృష్ణ, రచ్చా నరసింహారావు,తాళ్ళపల్లి కృష్ణ, సుంకర సుధాకర్ ,కొల్లేటి ఉపేందర్, కూచిపూడి మధు, అయినాల రామలింగేశ్వర రావు, శీలం సత్యనారాయణ రెడ్డి, నల్లమోతు మోహన్ రావు, పారుపల్లి శ్రీనాథ్, కొత్తా సీతారామయ్య, ఎర్రబోయిన గోవింద్, కళ్యాణపు కృష్ణయ్య, రాచబంటి బద్రిన్న, యనమద్ది రామకృష్ణ, చింత నిప్పు నరసింహారావు,మాడపాటి రామారావు, ఎస్ కె బాబు, నర్సింహారావు దుగ్గిన్ని అజయ్ తదితరులు పాల్గొన్నారు

**కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ కి వినతి**

సాగునీరు విడుదల చేయాలని పంట నష్టపరిహారం చెల్లించాలని విద్యుత్ ట్రాన్స్ఫార్వాలా రీప్లేస్మెంట్ వెంటనే చేయాలని తదితర డిమాండ్లతో రైతు సంఘం బృందం రైతులతో కలిసి వినతిపత్రం అందించింది సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ సకాలంలో నిర్వహించేందుకు రోజువారి పర్యవేక్షణ చేస్తామని మిగతా సమస్యలు పరిష్కారం కోసం రైతులు అండగా ఉంటామని హామీ ఇచ్చారు.

## నీట్ కౌన్సెలింగ్ విద్యార్థులకు ఊరట

**హైదరాబాద్ :** నీట్ కౌన్సెలింగ్ లో స్థానికత వ్యవహారంలో తెలంగాణ విద్యార్థులకు ఊరట లభించింది. స్థానిక విషయమై హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు 'నీట్' కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు తెలంగాణ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కౌన్సెలింగ్ సమయం అతి తక్కువగా మార్కులు ఉండటంతో ఈ ఒక్కసారికి అవకాశం ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినట్లు సుప్రీంకోర్టుకు చెప్పింది. పిటిషన్పై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం శుక్రవారం విచారణ జరిపారు. విచారణ సందర్భంగా ఈ ఒక్కసారికి హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులకు అవకాశం ఇవ్వనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం తరపు న్యాయవాది ధర్మాసనానికి చెప్పారు. స్థానికతను నిర్ధారిస్తూ నాలుగు రాజ్యాంగ ధర్మాసనం తీర్పులు ఉన్నాయని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. అన్ని తీర్పులు స్పష్టంగా ఉన్నా మళ్ళీ కోర్టును ఆశ్రయించారని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. అయితే రాష్ట్ర ప్రభుత్వ వాదనలతో విద్యార్థుల తరపు న్యాయవాది విభేదించారు. కేవలం రెండు, మూడు సంవత్సరాలు చదువుల కోసం రాష్ట్రానికి దూరంగా ఉంటే స్థానికత దూరం చేయకూడదని విద్యార్థుల తరపు న్యాయవాది తెలిపారు. కేసు మెరిట్స్లోకి వెళ్లే సమయం ఇప్పుడు లేకపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం అభిప్రాయం చెప్పాలని సీజేఐ కోరారు.విద్యార్థుల భవిష్యత్, ప్రస్తుత సమయాభావం కారణంగా ఈ ఒక్కసారికి మినహాయింపు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాది చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం అంగీకారం తెలిపినందున హైకోర్టును ఆశ్రయించిన విద్యార్థులు నీట్ కౌన్సెలింగ్ కి హాజరయ్యేందుకు అవకాశం కల్పిస్తూ ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. దీంతో గత కొన్ని వారాలుగా కోర్టులో నానుతున్న స్థానికత వ్యవహారం కొలిక్కివచ్చినట్లైంది.కాగా తెలంగాణలో శాశ్వత నివాసం ఉంటున్న స్థానికులకు రాష్ట్ర వైద్య, దంత వైద్య కాలేజీల్లో అవకాశం కల్పించాల్సిందేనని తెలంగాణ హైకోర్టు సెప్టెంబర్ 5న ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన సంగతి తెలిసిందే. దీనిని సుప్రీంకోర్టులో ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ ధర్మాసనం విచారించింది. వైద్య కళాశాలల్లో ప్రవేశాలు అంతకంతకు ఆలస్యం అవుతుండటంతో.. దీనిపై త్వరగా విచారణ చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ న్యాయవాదులు ధర్మాసనాన్ని కోరింది. అందుకు సమ్మతి తెలిపిన సీజేఐ త్వరతి గతిన పిటిషన్ను విచారించి పరిష్కరించింది.

## గ్రామీణ ఓటర్ సర్వేని పరిశీలించిన జిల్లా ప్రత్యేక అధికారి



**బోనకల్, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి:** మండల పరిధిలోని కలకోటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బిఎల్ఓ ఆధ్వర్యంలో జరుగుతున్న ఇంటి ఇంటి ఓటరు సర్వేని జిల్లా ప్రత్యేక అధికారి,డిప్యూటీ కలెక్టర్ ప్రసూనాంబా ఖమ్మం ఆర్డీవో గణేష్ తో కలిసి తనిఖీ చేశారు.నూతన ఓటర్ల నమోదు, ఒకే కుటుంబ సభ్యులు అందరూ ఒకే వార్డ్ లో ఉండే విధంగా రూపొందించిన నూతన ఓటరు జాబితా పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ తహశీల్దారును ,అధికారులను అభినందించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఆర్ఐలు లక్ష్మణ్, రమాదేవి,బీఎల్ఓ యాకుబి ఉన్నారు.

## బదిలీ పై వెళ్తున్న ఏఎస్సై సువర్ణ బాబు కి ఘన సన్మానం

**బోనకల్, సెప్టెంబరు 20, ప్రజా జ్యోతి:**



మండలంలోని పోలీసు స్టేషన్ లో ఏఎస్సైగా విధులు నిర్వహించిన ఈసంపల్లి సువర్ణ బాబు సాధారణ బదిలీల్లో భాగంగా ఇటీవలే విఎం బంజర పోలీస్ స్టేషన్ కు బదిలీ అయ్యారు.శుక్రవారం ఎస్సై కడగండ్ల మధుబాబు తమ సిబ్బందితో కలిసి సువర్ణబాబు ని ఘనంగా సన్మానించారు. అనంతరం ఎస్సై మధుబాబు మాట్లాడుతూ ఉద్యోగికి బదిలీలు సహజమని, ప్రతి ఉద్యోగి విధులు నిర్వహించిన చోట ప్రజల మన్ననలు పొందాలన్నారుసువర్ణ బాబు సమర్థవంతంగా విధులు నిర్వహించేవారని అన్నారు.ఈ కార్యక్రమంలో పోలీసు బృందం పాల్గొన్నారు.

## పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ

**హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టుపై కమిషన్ ఏం తేల్చింది? కమిషన్ విచారణ ఎంతవరకు వచ్చింది? ఇంకా విచారణ ఎన్నిరోజులు పట్టే అవకాశముంది? ప్రస్తుతం బహిరంగ విచారణ జరుగుతుందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి.కాళేశ్వరం ప్రాజెక్టు అవకతవకలపై పీసీ ఘోష్ కమిషన్ బహిరంగ విచారణ మొదలుపెట్టింది. తొలిరోజు శు క్రవారం ఏడుగురు సీఈ స్థాయి ఇంజనీర్లు, రీసెర్చ్ ఇంజనీర్లు, అడ్మినిస్ట్రేషన్ అధికారులు హాజరయ్యారు.మోడల్ స్టడీస్ కండక్ట్ చేశారా లేదా అని రీసెర్చ్ ఇంజనీర్లను కమిషన్ ప్రశ్నించింది. నిర్మాణానికి ముందు, మధ్య, ఆ తర్వాత మోడల్స్ చేపట్టినట్లు తెలిపారు. మోడల్ స్టడీస్ పూర్తి కాకముందు నిర్మాణం మొదలైనట్లు అంగీకరించారు. ప్రాజెక్టు డ్యామేజ్ వెనుక నీళ్లను స్టోరేజ్ చేయడమే కారణమని ప్రస్తావించారు.ముఖ్యంగా వరదలు వచ్చినప్పుడు గేట్లను ఎత్తకుండా ఫీల్డ్ అధికారులునిర్లక్ష్యం వహించడమే దీనికి కారణంగా పేర్కొన్నట్లు తెలుస్తోంది. మోడల్ స్టడీస్ తర్వాత పలు రకాల మార్పులు చేయడానికి ప్రభుత్వానికి నివేదిక ఇచ్చినట్లు గుర్తు చేశారట. నీటిని స్టోరేజ్ చేయాలని ఎవరు ఆదేశాలు ఇచ్చారని గుచ్చిగుచ్చి ప్రశ్నించింది కమిషన్. నిబంధనల ప్రకారమే పని చేశామని ఇంజనీర్లు అన్నట్లు తెలుస్తోంది.2016 నుంచి 2023 వరకు మోడల్ స్టడీస్ చేసినట్లు రీసెర్చ్ ఇంజనీర్లు తెలిపారట. కమిషన్ అడిగిన కొన్ని ప్రశ్నలకు అధికారులు తడబడినట్లు అంతర్గత సమాచారం.